News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :285 | ఖమ్మం | బుధవారం నవంబర్ 26, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల




### మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు

- నవంబర్ 27 నుంచి మొదటి దశ నామినేషన్లు
- నవంబర్ 30 నుంచి రెండో దశ నామినేషన్లు
- డిసెంబర్ 3 నుంచి మూడో దశ నామినేషన్లు
- డిసెంబర్ 11 న తొలిదశ పోలింగ్
- డిసెంబర్ 14 న రెండో దశ
- డిసెంబర్ 17 న మూడో దశ

మ. ఒంటి గంట వరకు పోలింగ్.. మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్

తెలంగాణలో పంచా యతీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని సాయంత్రం మీడియా సమావేశంలో ఎన్నికల వివరాలను వెల్లడించారు. మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. నోటిఫికేషన్ విడుదలైనందున తక్షణమే ఎన్నికల నియమావళి అమల్లోకి వస్తుందని ఆమె స్పష్టం చేశారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ జరుగుతుందని ఆమె తెలియజేశారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగు తుందని, ఆ తర్వాత మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామని ఆమె అన్నా రు. ఎన్నికల షెడ్యూల్‌ను సెప్టెంబర్ 29న ప్రక టించామని, కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే వచ్చిందని ఆమె గుర్తు చేశారు. తొలి దశలో 4,200 సర్పంచ్ స్థానాలకు, 37, 440 వార్డులకు... రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలకు, 38,350 వార్డులకు... మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలకు, 36,452 వార్డులకు ఎన్నికలు నిర్వహించను న్నట్లు ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో మొత్తం 1.66 కోట్ల మంది గ్రామ ఓటర్లు ఉన్నారని ఆమె తెలిపారు. తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లను నవంబర్ 27 నుంచి స్వీకరిస్తారు. రెండో విడత ఎన్నికలకు నవంబర్ 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్లను స్వీకరించనున్నట్లు ఆమె వెల్లడించారు.

**తెలంగాణలో అమల్లోకి ఎన్నికల కోడ్**

గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. మంగళవారం (నవంబర్ 25) సాయంత్రం పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది రాష్ట్ర ఎన్నికల సంఘం. షెడ్యూల్ విడుదల చేసిన సందర్భంగా గ్రామాల్లో తక్షణమే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని ప్రకటించారు రాష్ట్ర ఎన్నికల అధికారి.

---

దేశంలోనే అతిపెద్ద నగరంగా

## హైదరాబాద్..

### మారనున్న భాగ్యనగరం స్వరూపం




- జీహెచ్ఎంసీ పరిధి ఓఆర్ఆర్ వరకు విస్తరణకు కేబినెట్ ఆమోదం
- 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల విలీనానికి నిర్ణయం
- దేశంలోనే అతిపెద్ద నగరంగా అవతరించనున్న హైదరాబాద్
- సమగ్రాభివృద్ధి, ప్రణాళికాబద్ధమైన విస్తరణే ప్రభుత్వ లక్ష్యం
- విలీనంతో హెచ్ఎండీఏ ఆదాయానికి గండి

హైదరాబాద్ మహానగరం దేశంలోనే అతిపెద్ద నగరంగా అవతరించనుంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిని ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు విస్తరించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ విలీన ప్రక్రియలో భాగంగా హైదరాబాద్ శివార్లలోని 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో కలపనున్నారు. తెలంగాణ మున్సిపాలిటీ

వివరాలు 2లో..

---

పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ కు

## లక్ష టన్నుల బియ్యం




- పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్‌కు ఇంత పెద్ద మొత్తంలో బియ్యం రవాణా ఇదే తొలిసారి
- పాక్‌తో సంబంధాలు మెరుగుపరుచుకుంటున్న యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం
- ఇటీవల జరిగిన ఒప్పందాలను అమలు చేసే దిశగా పాకిస్థాన్, బంగ్లాదేశ్

వివరాలు 2లో..

---

## మరోసారి ఐ-బొమ్మ రవి కస్టడీ కోసం పోలీసుల పిటిషన్

- నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు
- వారం రోజుల కస్టడీ కోరుతూ పిటిషన్ దాఖలు
- కస్టడీపై తీర్పు వెలువరించనున్న నాంపల్లి కోర్టు



పైరసీ వెబ్‌సైట్ ఐ-బొమ్మ నిర్వాహకుడు ఇమంది రవిని మరోసారి కస్టడీకి తీసుకోవడానికి హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అతనిని అరెస్టు చేసిన అనంతరం పోలీసులు వారం రోజుల కస్టడీ కోరుతూ


వివరాలు 2లో..

---

డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్

## సమావేశాలు..

### ఈ నెల 30న అఖిలపక్ష భేటీ



- పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు సర్వం సిద్ధం
- సభ సజావుగా సాగేందుకు కేంద్రం కసరత్తు
- ఓటర్ల జాబితా సవరణ అంశంపై కేంద్రాన్ని నిలదీసేందుకు సిద్ధమవుతున్న ప్రతిపక్షాలు

డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేలా చూసేందుకు అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు నవంబర్ 30వ తేదీన ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ భేటీలో ప్రభుత్వం చర్చకు తీసుకురావాలనుకుంటున్న బిల్లులు, ఇతర ముఖ్యమైన అంశాలపై విపక్షాలకు వివరించి, వారి సహకారం కోరనుంది. డిసెంబర్ 1 నుంచి 19వ తేదీ వరకు జరగనున్న

వివరాలు 2లో..


---

## కేసీఆర్ నిర్మిస్తే.. రేవంత్ కూలుస్తున్నారు

### రాష్ట్రంలో ఇసుకమాఫియా రాజ్యమేలుతోంది మాజీ మంత్రి హరీశ్‌రావు

రాష్ట్రంలో ఇసుక మాఫియా రాజ్యమేలుతోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం శంభునిపల్లి-పెద్దపల్లి జిల్లా గుంపుల మధ్య ఉన్న కూలిన చెక్‌డ్యామ్ ప్రాంతాన్ని మంగళవారం మాజీ మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, దాసరి మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు

వివరాలు 2లో..



---

## చదువుకున్నవారు తప్పు చేస్తే కఠిన చర్యలుండాలి

- నిరక్షరాస్యుల కంటే భిన్నకోణంలో చూడాలి
- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంఎం సుందరేష్
- ఏసీబీ కేసులను కొట్టేసిన ఏపీ హైకోర్టు తీర్పుపై ఎస్ఎల్‌పీ విచారణలో వ్యాఖ్యలు
- అదో 'అద్భుతమైన' తీర్పు అన్న జస్టిస్ సతీష్‌చంద్ర శర్మ
- తీర్పు రిజర్వ్ చేసిన ధర్మాసనం



'చట్టాన్ని పునఃపరిశీలించాలి. చదువుకున్న వ్యక్తి ఏ చిన్న తప్పు చేసినా అలాంటి వారిపట్ల చదువులేనివారి కంటే కఠినంగా ఉండాలి. చట్టం అంటే ఏంటో ఇతరులకు చెప్పే స్థితిలో ఉండి.. తప్పు చేసిన వారిని ప్రత్యేక

వివరాలు 2లో..

---

తెలంగాణ పంచాయతీ ఎన్నికలు...

## బండి సంజయ్ బంపర్ ఆఫర్

- బీజేపీ సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే రూ.10 లక్షల నిధులు
- కరీంనగర్ ఓటర్లకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హామీ
- గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు మోసం చేశాయని ఆరోపణ
- తెలంగాణలో మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రకటన
- ఎంపీ నిధులతో పాటు కేంద్ర నిధులు తీసుకొస్తానని వెల్లడి



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మంగళవారం కీలక ప్రకటన చేశారు. తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో బీజేపీ మద్దతు ఉన్న సర్పంచ్ అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకుంటే, ఆ గ్రామానికి తక్షణమే రూ.10 లక్షల అభివృద్ధి నిధులు అందిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన వెంటనే బండి సంజయ్ ఈ ఆఫర్ ప్రకటించడం గమనార్హం. "మీ గ్రామంలో బీజేపీ బలపరిచిన సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే, ఎలాంటి జాప్యం లేకుండా,

వివరాలు 2లో..

---

## ఆ అధ్యక్షుడిని మార్చండి!

### సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి ఘాటు లేఖ



- పున్నా కైలాశ్ తమ కుటుంబం పట్ల తీవ్ర పదజాలం ఉపయోగించారన్న మంత్రి
- అతనిని వెంటనే డీసీసీ అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని డిమాండ్
- డీసీసీ అధ్యక్షుడిగా సరై వ్యక్తికి అవకాశం ఇవ్వాలని డిమాండ్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం ఒక లేఖ రాశారు. నల్గొండ డీసీసీ అధ్యక్షుడిని వెంటనే మార్చాలని

వివరాలు 2లో..

---

రేవంత్ రెడ్డి ఒక్క దెబ్బతో అదానీ, అంబానీని దాటి

## పోవాలనుకుంటున్నారు



- రూ.4 లక్షల కోట్లకు పైగా భూకుంభకోణం చేయాలని చూస్తున్నారని ఆరోపణ
- రేవంత్ రెడ్డి తన మునిమనవలు కూర్చుని తిన్నా తరగని ఆస్తి వెనుకేసుకోవాలని చూస్తున్నారని విమర్శ
- తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్న కేటీఆర్

వివరాలు 2లో..

# రేవంత్ రెడ్డి ఒక్క దెబ్బతో అదానీ, అంబానీని దాటి పోవాలనుకుంటున్నారు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకే దెబ్బతో అదానీ, అంబానీలను దాటిపోవాలని చూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పారిశ్రామిక వాడల భూములను విక్రయించి రూ. 4 లక్షల కోట్లకు పైగా భూకుంభకోణానికి పాల్పడాలని చూస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తమ మునిమనవలు, వారి మునిమనవలు కూడా కూర్చుని తిన్నా తరగని ఆస్తిని వెనుకేసుకోవాలనే దురుద్దేశంతోనే ఈ భూకుంభకోణానికి తెరలేపారని అన్నారు.తక్కువ ధరకు 9,292 ఎకరాలను ధారాదత్తం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. ఇదివరకు పరిశ్రమలు, ప్రజల ఉపాధి కోసం
ఇచ్చిన భూములలో ప్రైవేటు వ్యక్తులు అపార్టుమెంట్లు కడతామంటే ప్రభుత్వం అనుమతిస్తోందని అన్నారు. గత ఐదారు దశాబ్దాలుగా హైదరాబాద్ నగరంలో 21 పారిశ్రామిక వాడలు ఏర్పడ్డాయని ఆయన గుర్తుచేశారు. ప్రజల భూములను తీసుకుని ప్రభుత్వాలు పరిశ్రమలకు ఇచ్చాయని, నగరం విస్తరించడంతో పరిశ్రమలు నగరం మధ్యలోకి వచ్చాయని తెలిపారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాలుష్యం లేని పరిశ్రమలు లేదా కంపెనీల ఏర్పాటుకు గ్రిడ్ పాలసీని తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న భూదందాపై విద్యార్థి నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. పారిశ్రామిక వాడల భూములను విక్రయించి రూ.4 లక్షల కోట్లకు పైగా కుంభకోణం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. 9,292 ఎకరాల భూమిని ధారాదత్తం చేసేందుకు రేవంత్ రెడ్డి సోదరులు, అనుయాయులు ఒప్పందాలు చేసుకున్నారని ఆయన మండిపడ్డారు.తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత తెలంగాణ ప్రజలదేనని, ముఖ్యంగా విద్యార్థులు ఈ దిశగా దృష్టి సారించాలని అన్నారు. విద్య, ఉపాధి, కాంట్రాక్టులు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ముస్లింలందరికి న్యాయం జరుగుతుందా? అని ప్రశ్నించారు. తెలంగాణపై బీఆర్ఎస్ పార్టీకి ఉన్న ప్రేమ ఏ పార్టీకి ఉండదని అన్నారు. తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన ఉద్ఘాటించారు.

# చదువుకున్నవారు తప్పు చేస్తే కఠిన చర్యలుండాలి

- మొదటి పేజి తరువాయి

కోణం లో చూడాలి. కానీ ఇక్కడ దానికి వ్యతిరేక దిశలో వ్యవహరిస్తున్నాం' అని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంఎం సుందరేష్ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ ఏసీబీని హైదరాబాద్ నుంచి విజయవాడకు తరలించిన నేపథ్యంలో 2016-19 మధ్య కాలంలో హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఏసీబీ నమోదు చేసిన కేసులను విచారించే అర్హత ఆ సంస్థకు లేదంటూ సుమారు 14 మందిపై నమోదైన అక్రమాస్తుల కేసులను కొట్టేస్తూ ఏపీ హైకోర్టు ఆగస్టు 1న తీర్పిచ్చింది. దీన్ని సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఎస్ఎల్‌పీ వేసింది. మంగళవారం జస్టిస్ సతీష్‌చంద్ర శర్మతో కలిసి దీనిపై విచారించిన సందర్భంగా జస్టిస్ సుందరేష్ ఈ వ్యాఖ్యలు చేశారు.ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ లూథ్రా, సిద్ధార్థ అగర్వాల్, ప్రతివాదుల తరఫున సీనియర్ న్యాయవాది గురుకృష్ణకుమార్‌లు సుమారు 45 నిమిషాలు వాదనలు వినిపించిన అనంతరం న్యాయమూర్తి తీర్పు రిజర్వ్ చేశారు. 14 మంది ప్రతివాదుల తరఫున న్యాయవాదులు వాదనలు వినిపించడానికి ప్రయత్నించినప్పుడు జస్టిస్ సుందరేష్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'మేం ఈ కేసులో ఏం చేయబోతున్నామో మీకందరికీ తెలుసు. అందువల్ల వాదనలు వినిపించే అవకాశం రాలేదని న్యాయవాదులు బాధపడొద్దు. ఈ కేసులో ఎఫ్ఐఆర్, ఛార్జిషీట్లు, డిస్‌ఛార్జి పిటిషన్లు, అభియోగాల నమోదు, తర్వాత ప్రాసిక్యూషన్ అనుమతులు ఇలా చాలాసార్లు మీరు వాదనలు వినిపించాల్సి ఉంటుంది. ప్రస్తుత పిటిషన్‌లో మేం అధికారికంగా ఏమీ చెప్పడం లేదు. ఈ కేసును హైకోర్టు ఎలా డీల్ చేసిందన్న విషయంలో మేం ఆందోళనకు గురవుతున్నాం. అందుకే ప్రస్తుతానికి ఇంకేమీ మాట్లాడకుండా సంయమనం పాటిస్తున్నాం.

ఇందులో హైకోర్టు బ్యాలెన్సింగ్‌గా వ్యవహరించి ఉండాల్సింది. ఒకరు తప్పు చేస్తున్నప్పుడు అందులో కనీసం సమతౌల్యమైనా పాటించాల్సి ఉండాల్సింది. జరిగింది జరిగిపోయింది ఇక మీరు మళ్లీ మొదలుపెట్టండని చెప్పాల్సింది. ప్రతివాదులంతా తమపై నమోదైన కేసులను విచారించే న్యాయ పరిధి ఏసీబీకి లేదని వాదిస్తున్నారు. వాళ్లు ఉందని చెబుతున్నారు. ఒకవేళ మేం మీ (ప్రతివాదుల) అభిప్రాయంతో ఏకభవిస్తే దానిపై ఏం చేయాలా అన్న ప్రశ్న మాలో ఉదయిస్తుంది. దాని ప్రకారం వెళ్తే ప్రస్తుతం నమోదైన ఏసీబీ కేసులను తొలి నుంచీ మొదలుపెట్టడానికి అడ్డంకులేమీ ఉండవు. కానీ మేం విస్తృత అంశాన్ని చూస్తున్నాం. ఏమీలేని విషయంలో ఒక కేసును సృష్టించడానికి సీనియర్ న్యాయవాది ప్రయత్నిస్తున్నారని మాత్రం చెప్పగలం. ఈ విషయాన్ని అర్థం చేసుకోవడానికి రాకెట్‌సైన్స్ అక్కర్లేదు' అని జస్టిస్ సుందరేష్ వ్యాఖ్యానించారు.

ఏసీబీ కొత్త ఏజెన్సీ కాదు కదా!

ఈ విషయంలో హైకోర్టు 'అద్భుతమైన తీర్పు' ఇచ్చిందని జస్టిస్ సతీష్‌చంద్ర శర్మ పేర్కొన్నారు. 'ఏసీబీ ఏమీ కొత్త ఏజెన్సీ కాదు కదా. అంతకుముందున్న ఏజెన్సీకి కొనసాగింపు మాత్రమే. ఈ కేసులో హైకోర్టు న్యాయమూర్తి చెప్పిన భాష్యం బాగుంది. అయితే అది ఆంధ్రప్రదేశ్‌కు కాకుండా తెలంగాణకు వర్తింపజేసి ఉంటే బాగుండేది. ఇక్కడ రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ యథాతథంగా ఉంది. దాన్నుంచి తెలంగాణ ఏర్పాటైంది. దాని ఆధారంగా తెలంగాణ అసెంబ్లీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న చట్టాలు, ఉత్తర్వులను స్వీకరిస్తూ చట్టాలు చేస్తుంది. మధ్యప్రదేశ్ నుంచి ఛత్తీస్‌గఢ్ విడిపోయినప్పుడు అదే జరిగింది. మధ్యప్రదేశ్ తన చట్టాలను రాష్ట్ర విభజన తర్వాత ఎప్పుడూ మార్చలేదు' అని గుర్తుచేశారు.

**కేసులను విచారించే అర్హత లేదంటే సమ్మతించడమేంటి?**

అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ లూథ్రా, సిద్ధార్థ అగర్వాల్ వాదనలు వినిపిస్తూ ఈ కేసులో హైకోర్టు పొరపాటు చేసిందని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. 'రాష్ట్ర విభజన తర్వాత ఏపీ, తెలంగాణలకు ప్రత్యేక ఏసీబీలు ఏర్పాటయ్యాయి. హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్నందున ఏపీ ఏసీబీ 2015 వరకు అక్కడి నుంచే పని చేసింది. తర్వాత హైదరాబాద్‌లోని అధికారులను విజయవాడకు మార్చారు. తర్వాత 2016-20 వరకు పలు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. అయితే తమపై ఏసీబీ కేసుల ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యే నాటికి విజయవాడ కేంద్రంగా ఏసీబీ సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్‌ను నోటిఫై చేయనందున దానికి తమపై కేసులను విచారించే అర్హత లేదని నిందితులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు వారికి అనుకూలంగా తీర్పిచ్చింది' అని చెప్పారు.ప్రతివాదుల తరఫున సీనియర్ న్యాయవాది గురుకృష్ణకుమార్ వాదనలు వినిపిస్తూ ఉమ్మడి రాజధాని హైదరాబాద్ కేంద్రంగా పని చేసిన ఏసీబీని తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు తరలించినప్పుడు దానిపై తాజాగా మళ్లీ నోటిఫికేషన్ జారీ చేయాలి తప్ప కేవలం సర్క్యులర్లు జారీ చేయడం కుదరదన్నారు. సీఆర్‌పీసీ ప్రకారం పోలీస్‌స్టేషన్ ఏర్పాటు, ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారు, అందులో ఎన్ని పోస్టులు ఉంటాయో ఖరారు చేస్తూ నోటిఫికేషన్ ఇవ్వడమే అన్నింటి కంటే ముఖ్యమని చెప్పారు. వాదనలన్నీ విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించింది. వారంలోపు వాద, ప్రతివాదులు మూడు పేజీల్లో క్లుప్తంగా వాదనలు సమర్పించాలని నిర్దేశించింది.

# తెలంగాణ పంచాయతీ ఎన్నికలు... బండి సంజయ్ బంపర్ ఆఫర్

- మొదటి పేజి తరువాయి

సాకులు చెప్పకుండా ఆ గ్రామానికి నేరుగా రూ.10 లక్షల నిధులు మంజూరు చేస్తా" అని బండి సంజయ్ 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. ఒక పార్లమెంట్ సభ్యుడిగా తన వద్ద ఎంపీ నిధులు అందుబాటులో ఉన్నాయని, ఇప్పటికే సీఎస్ఆర్ నిధుల ద్వారా కోట్లాది రూపాయలు తీసుకొచ్చి విద్య, వైద్య రంగాల్లో ఖర్చు చేశామని గుర్తుచేశారు. కేంద్ర మంత్రిగా మరిన్ని నిధులు తెచ్చి పంచాయతీల అభివృద్ధికి పాటుపడతానని ఆయన వివరించారు.ఈ సందర్భంగా గత ప్రభుత్వాలపై బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఏకగ్రీవ పంచాయతీలకు రూ.5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చిందని, ఆ మాటలు నమ్మి కరీంనగర్ పరిధిలో 70 గ్రామాలు బీఆర్ఎస్ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నాయని అన్నారు.

ఐదేళ్లు గడిచినా కేసీఆర్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ కూడా ఇలాంటి హామీలిచ్చి ప్రజలను మోసం చేసిందని, ఆ రెండు పార్టీల మాటలు నమ్మవద్దని ప్రజలను కోరారు. పొరపాటున కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ మద్దతుదారులు గెలిస్తే కొత్త నిధులు రావని, కేంద్రం నుంచి వచ్చే నిధులు కూడా పక్కదారి పట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

కాగా, రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం, తెలంగాణలో 12,728 సర్పంచ్, 1,12,242 వార్డు సభ్యుల పదవులకు డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు విడతలుగా ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుముదిని తెలిపారు. ఈ ఎన్నికల్లో 1.66 కోట్ల మంది గ్రామీణ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

## కేసీఆర్ నిర్మిస్తే.. రేవంత్ కూలుస్తున్నారు

లక్ష్మణ్‌రావు తదితరులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం హరీశ్‌రావు విలేకరులతో మాట్లాడుతూ..రేవంత్‌రెడ్డి పాలనలో కాంగ్రెస్ పార్టీ నాయకులే ఇసుక మాఫియా అవతారం ఎత్తారన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో హుసేన్‌మియా వాగుపై చెక్‌డ్యామ్‌ను పేల్చివేయడానికి ప్రయత్నించినా పోలీసులు ఇప్పటికీ ఎఫ్ఐఆర్ చేయలేదన్నారు. ఇసుక అక్రమ రవాణా కోసం రాత్రికి రాత్రే ఈ చెక్‌డ్యామ్‌ను పేల్చివేశారని రైతులు, మత్స్యకారులు చెబుతున్నారన్నారు. భారత రాష్ట్ర సమితి హయాంలో అప్పటి సీఎం కేసీఆర్ నాయకత్వంలో మిషన్ కాకతీయలో భాగంగా రాష్ట్రంలో 1200 చెక్‌డ్యామ్‌లు నిర్మిస్తే రేవంత్‌రెడ్డి కూల్చివేయడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి కూల్చివేయడం తప్ప నిర్మాణాలు చేపట్టడం ఉండదా? అని ప్రశ్నించారు. బ్లాస్టింగ్‌లు, జిలెటిన్లను చూస్తే నాడు కాంగ్రెస్ మేడిగడ్డ వద్ద జిలెటిన్లు పెట్టి కుట్ర చేసి పేల్చివేసిందనే అనుమానం కలుగుతోందన్నారు. శంభునిపల్లి-గుంపుల చెక్‌డ్యామ్ కూల్చివేతపై డీఈ ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని ఆరోపించారు.

## దేశంలోనే అతిపెద్ద నగరంగా హైదరాబాద్..

చట్టాల సవరణకు మంత్రివర్గం ఆమోదంఈ విలీనం కోసం జీహెచ్ఎంసీ, తెలంగాణ మున్సిపాలిటీ చట్టాలను సవరించడానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపిందని మంత్రి శ్రీధర్‌బాబు మీడియాకు వెల్లడించారు. ఈ నిర్ణయంతో జీహెచ్ఎంసీ పరిధి ప్రస్తుత 650 చదరపు కిలోమీటర్ల నుంచి దాదాపు 2,735 చదరపు కిలోమీటర్లకు విస్తరించనుంది. జనాభా కూడా సుమారు 2 కోట్లకు చేరనుంది. నగరంలో సమగ్రాభివృద్ధి, ప్రణాళికాబద్ధమైన పట్టణీకరణను ప్రోత్సహించడమే ఈ నిర్ణయం వెనుక ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం పేర్కొంది.మరోవైపు ఈ విలీన ప్రతిపాదనపై అధ్యయనం చేసి, నివేదిక ఇవ్వడానికి జీహెచ్ఎంసీ కౌన్సిల్ కూడా అంగీకరించింది. అయితే, కౌన్సిల్‌లో ఎంఐఎం పార్టీ ఈ ప్రతిపాదనపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రస్తుత జీహెచ్ఎంసీ పాలకమండలి గడువు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ముగియనుండగా, ఆ తర్వాతే విలీన ప్రక్రియ పూర్తిస్థాయిలో అమలయ్యే అవకాశం ఉంది.

**విలీనంతో హెచ్ఎండీఏ ఆదాయానికి భారీగా నష్టం**

ఈ విస్తరణ వల్ల శివారు ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపడతాయి. ఉద్యోగుల వేతనాలు జీహెచ్ఎంసీ ప్రమాణాలకు అనుగుణంగా మారతాయి. పన్నుల విధానంలో కూడా ఏకరూపత వస్తుంది. అయితే, ఈ నిర్ణయంతో హెచ్ఎండీఏ ఆదాయానికి భారీగా గండిపడే అవకాశం ఉంది. ఓఆర్ఆర్ వెంబడి ఉన్న గ్రోత్ కారిడార్ నుంచి వచ్చే ప్రధాన ఆదాయం ఇకపై జీహెచ్ఎంసీకి వెళ్లనుంది.

### డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ సమావేశాలు..

## ఈ నెల 30న అఖిలపక్ష భేటీ

మొదటి పేజి తరువాయి

ఈ శీతాకాల సమావేశాల్లో మొత్తం 15 సిట్టింగ్‌లు ఉంటాయి. అయితే, ఈసారి సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంశాన్ని సభలో బలంగా ప్రస్తావించి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి.

ఈ నేపథ్యంలోనే సభలో అనుసరించాల్సిన వ్యూహం, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడం వంటి అంశాలపై చర్చించేందుకు విపక్షాలు కూడా ప్రత్యేకంగా సమావేశమయ్యే అవకాశం ఉంది. మొత్తం మీద, ఈ సమావేశాలు అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధానికి వేదికగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.

## ఆ అధ్యక్షుడిని మార్చండి!

- మొదటి పేజి తరువాయి

ఆయన ఆ లేఖలో డిమాండ్ చేశారు. ఇటీవల జిల్లా అధ్యక్షుల నియామకంలో భాగంగా నల్గొండ డీసీసీ అధ్యక్షుడిగా నియమించబడిన పున్నా కైలాశ్ గతంలో తన పట్ల, తన కుటుంబం పట్ల తీవ్ర పదజాలం ఉపయోగించారని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు.అలాంటి వ్యక్తిని తక్షణమే డీసీసీ అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మీడియా ముందు తమను అసభ్య పదజాలంతో దూషించి అవమానించారని, సామాజిక మాధ్యమాలలో కూడా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అయిందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఇది తమ కుటుంబాన్ని బాధించిందని అన్నారు. ఈ మేరకు ఆయనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తానని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో కోరారు. అలాగే, అతనిని తక్షణమే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా సరైన వ్యక్తికి అవకాశం ఇవ్వాలని కోరారు. మరోవైపు, కొత్త డీసీసీ అధ్యక్షుడు కైలాశ్‌కు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మద్దతు తెలిపారు.

## పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ కు లక్ష టన్నుల బియ్యం

పాకిస్థాన్ ప్రభుత్వం బంగ్లాదేశ్‌కు లక్ష టన్నుల బియ్యం ఎగుమతి చేయనుంది. ఇంత పెద్ద మొత్తంలో బియ్యం రవాణా చేయడం ఇదే మొదటిసారి. ఈ మేరకు గత వారమే టెండర్ జారీ అయింది. షేక్ హసీనా ప్రధానిగా ఉన్న సమయంలో బంగ్లాదేశ్... భారత్‌తో సన్నిహిత సంబంధాలు కొనసాగించింది. అయితే, మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాకిస్థాన్‌తో బంగ్లాదేశ్ సంబంధాలు పెంచుకుంటోంది.ఇటీవల జరిగిన సదస్సుల్లో రెండు దేశాలు పలు అంశాలపై ఒప్పందాలు చేసుకున్నాయి. వాటిని అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్నాయి. పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్‌కు దాదాపు రెండు లక్షల టన్నుల బియ్యం ఎగుమతికి ఒప్పందం కుదిరిందని సమాచారం. మొదటి దశలో 50 వేల టన్నుల బియ్యం బంగ్లాదేశ్‌కు వెళ్లనుంది.ఇటీవల ఢాకాలో జరిగిన సదస్సులో పాకిస్థాన్, బంగ్లాదేశ్ పలు ఒప్పందాలు చేసుకున్నాయి. వాణిజ్యం, పెట్టుబడులు, పరిశ్రమలు, వ్యవసాయం, రవాణా తదితర రంగాల్లో పరస్పర సహకారానికి అంగీకరించాయి. వాణిజ్య విస్తరణ కోసం కరాచీ పోర్టు ట్రస్ట్‌ను వినియోగించుకోవడానికి అవకాశం కల్పిస్తామని బంగ్లాదేశ్‌కు పాకిస్థాన్ హామీ ఇచ్చింది. టూరిజం, మెడికల్ ట్రావెల్ వృద్ధి కోసం నేరుగా విమాన సర్వీసులను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించాయి.

## మరోసారి ఐ-బొమ్మ రవి కస్టడీ కోసం పోలీసుల పిటిషన్

- మొదటి పేజి తరువాయి

పిటిషన్ దాఖలు చేయగా, న్యాయస్థానం ఐదు రోజుల కస్టడీకి అనుమతించింది. దీంతో ఐదు రోజుల పాటు రవిని కస్టడీకి తీసుకుని పోలీసులు విచారించారు. అతని నుంచి కీలక వివరాలు రాబట్టారు.రవి నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు మరోసారి కస్టడీకి తీసుకోవాలని పోలీసులు భావిస్తున్నారు. ఈ క్రమంలో నాంపల్లి కోర్టులో ఏడు రోజుల కస్టడీ కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. పోలీస్ కస్టడీపై కోర్టు రేపు తీర్పును వెలువరించనుంది.ఐదు రోజుల పాటు అతడిని విచారించిన పోలీసులు పలు విషయాలను మీడియాకు వెల్లడించారు. ఐ-బొమ్మ రవి అతి విశ్వాసంతో ఉన్నాడని, ఒంటరిగా ఉంటూ, వారానికో దేశం తిరిగేవాడని విచారణలో గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఈజీ మనీకి అలవాటు పడ్డాడని, లక్ష డాలర్లు వెచ్చించి కరేబియన్ దీవుల పౌరసత్వం కొనుగోలు చేశాడని వెల్లడించారు.

## బీసీ బిడ్డల ఆశలపై ,అవకాశాలపై మన్ను పోస్తే.. గన్నులయ్యి మొలకెత్తల్నా? ఫిరంగులయ్యి మీ కోటలు బద్దలు కొట్టల్నా?

సోమాజిగూడ : 42 శాతం రిజర్వేషన్లు లేకుండా సర్పంచ్ ఎన్నికల నర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం భావించడం బీసీ లకు ద్రోహం చేసినట్లే అని మహాజన సేన అధ్యక్షులు , తెలంగాణ బహుజన కూటమి వర్కింగ్ ప్రెసిండెంట్ తీగల ప్రదీప్ గౌడ్ మండి పడ్డారు. అందెశ్రీ సంసరణ సభ లో ముఖ్యమంత్రి వ్యాఖ్యలను ప్రస్తావించారు. బీసీ బిడ్డల ఆశలపైన , అవకాశాలపైన మన్ను పోస్తే బీసీ బిడ్డళ్లు గన్నులయ్యి మొలకెత్తలా? ఫిరంగులయ్యి మీ కోతలు బద్దలు కొట్టాలా ? అని ప్రశ్నించారు.సర్పంచ్ ఎన్నికల కోసం తొందరపడవద్దని అన్నారు.42 శాతం రిజర్వేషన్ ల కోసం రాజకీయ,కుల, ప్రజా, మేధావి సంఘాల ఐక్య కార్యాచరణ కోసం ఈ నెల 28 న రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ బహుజన కూటమి ఆధ్వర్యంలో, సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహిస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి తో పాటు అన్ని రాజకీయ పార్టీలను, సంఘాలను , మేధావులను ఆహ్వానిస్తానమన్నారు.మన ఇంటిని మనమే తగల బెట్టుకుంటే , మన బట్టలు మనమే చింపుకుంటే లాభం లేదు అని కొందరు నాయకులను ఉద్దేశించి అన్నారు.తెలంగాణ సమాజమంతా అంత ఒక్కటయ్యి గర్జించాలని, ఐక్యతతోనే బీసీ రిజర్వేషన్లు సాధ్యం అని అన్నారు.సర్పంచ్ ఎన్నికల పైన ప్రభుత్వం పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు.గడిచిన 30 ఏండ్లలో 6 ఏండ్లు , 7 ఏండ్లు ఆలస్యంగా ఎన్నికలవడం సాధారణమే అన్నారు.తొందరపడి బీసీ ల మనోభావాలు దెబ్బతీయద్దని అన్నారు.ఒక్క రెండు నెలలు ఓపిక పట్టాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వ వైఖరి తేట తెల్లం అవుతుందని అన్నారు.15%ష్ట్ర% ప్లానింగ్ కమిషన్ పైసల్ కోసం బాధపడాల్సిన అవసరం లేదన్నారు. మార్చ్ వరకి సమయం ఉందని పైసల్ ఎటు పోవు అని అన్నారు.

28న జరిగేది చారిత్రక రౌండ్ టేబుల్ సమావేశం అన్నారు.

ఈ సమావేశం కొట్లాడుకోవడం కోసం కాదని ,మాట్లాడుకోవడం కోసం పిలుస్తున్నామన్నారు.పరనిందలు ,సెల్ఫ్ డబ్బాలు లేని స్వచ్ఛమైన చర్చ చేద్దాం రండని పిలుపునిచ్చారు.మన ఐక్యతను ఢిల్లీ కి చూపించాల్సిన అవసరం మళ్లీ వచ్చిందన్నారు

# అరూరు, వేములకొండ గ్రామాలలో పర్యటించిన స్థానిక ఎమ్మెల్యే కుంభం.


**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 25.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామం వేములకొండ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం నిర్వహించి గ్రామంలోని ఆడపడుచులకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించినారు.

అరూరు గ్రామంలో కోటి 5 ఐదు లక్షల రూపాయల నిధులు కేటాయించి అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం నిర్వహించి ఆరూరు గ్రామంలో ఉన్న హాస్పిటల్ ను సందర్శించి హాస్పిటల్కు కావలసిన నిధులు కేటాయిస్తానని హాస్పిటల్స్ సిబ్బందికి మాట ఇచ్చినారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే నాకు ఫోన్ చేయవచ్చు అని అన్నారు అదేవిధంగా వేములకొండ గ్రామంలో కోటి రూపాయలు నిధులు కేటాయించి అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం నిర్వహించినారు వేములకొండలో ఉన్న హాస్పిటల్ ను సందర్శించినారు హాస్పిటల్కు ప్రత్యేకంగా 10 లక్షల రూపాయలు నిధులు కేటాయించినారు. అనంతరం అరూరు గ్రామంలో మరియు వేములకొండ గ్రామంలో ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించి మహిళలతో మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో ఆరూరు గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వేములకొండ గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల వెంకటేశం సమక్షంలో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కనుకల కిష్టయ్య సమక్షంలో మండల నాయకులు పాల్గొన్నారు.






## నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పున్న కైలాష్ నేతను నియమించినందుకు వర్షం వ్యక్తం చేశారు



**సి కె న్యూస్, నల్గొండ జిల్లా ప్రతినిధి :** నల్లగొండ పట్టణంలో ఎస్ పి టి మార్కెట్ లో గల బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయం లో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి మరియు బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ పున్నా కైలాష్ నేతను నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీకి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి మరియు నల్లగొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి గారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా బీసీలకు 50 శాతం మంత్రి పదవులు కూడా కల్పించాలని, రాష్ట్ర కార్పొరేషన్ పదవులు, మరియు మార్కెట్ కమిటీ చైర్మన్, కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని వారు కోరారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం లక్ష్మీనారాయణ, జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్, వీరమల్లు నాగరాజ్ గౌడ్, మచ్చ నాగరాజు యాదవ్, పగిళ్ల కృష్ణ, యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్, జిల్లా కార్యదర్శి తరునోజు భీష్మాచారి, కర్నాటి మత్స్య గిరి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి పథకం కింద 38 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసిన మండల తాసిల్దార్ బాబ్జి ప్రసాద్.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల%శీ% ఎంపీడీఓ కార్యాలయం నందు కళ్యాణ లక్ష్మి పథకం కింద 38 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాబ్జి ప్రసాద్,ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు, మట్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, బందెల నాగార్జున , మట్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్, కొప్పుల గోవిందారావు ,ఖాసీం డైరెక్టర్స్ –ఆత్మ కమిటీ, గిరధావర్లు ఏకవీర, జగదీష్,వివిధ గ్రామాల గ్రామ పాలన అధికారులు(జిపిఓలు), ఇతరఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని సొసైటీ ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సొసైటీ చైర్మన్ %ు% కార్యదర్శి.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మండలంలోని లచ్చగూడెం గ్రామంలోగల క్రీడా ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం చింతకాని సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ మరియు కార్యదర్శి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ, రైతుల మేలుకోరి వారు పండించిన ధాన్యానికి మద్దతు ధర అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ఇలాంటి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది అని అన్నారు. కాబట్టి రైతు సోదరులు ఈ అవకాశం వినియోగించుకొని ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ధాన్యాన్ని ఆరబెట్టి, సరైన విధంగా శుద్ధి చేసిన ధాన్యాన్ని సొసైటీ వారికి విక్రయించి క్వింటాల్ మద్దతు ధర %ూ%' గ్రేడ్ ధాన్యానికి రూ. 2389/- మరియు బోనస్ రూ. 500/- అదనంగా పొందవలసిందిగా రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చింతకాని సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి, రైతులు తన్నీరు నాగభూషణం,వి.కృష్ణ, ఎం.వెంకటేశ్వర్లు,షాహిద్ హుస్సేన్ సొసైటీ కార్యదర్శి ఎం శ్రీనివాస్ రావు మొదలగు వారు పాల్గొన్నారు..

## ఆరూరు వేములకొండ ల గ్రామాలలో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం. ఇందిరమ్మ మహిళా శక్తి చీరాల పంపిణీ ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 25.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామం వేములకొండ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం నిర్వహించి గ్రామంలోని ఆడపడుచులకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించినారు.

అరూరు గ్రామంలో కోటి 5 ఐదు లక్షల రూపాయల నిధులు కేటాయించి అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం నిర్వహించి ఆరూరు గ్రామంలో ఉన్న హాస్పిటల్ ను సందర్శించి హాస్పిటల్కు కావలసిన నిధులు కేటాయిస్తానని హాస్పిటల్స్ సిబ్బందికి మాట ఇచ్చినారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే నాకు ఫోన్ చేయవచ్చు అని అన్నారు అదేవిధంగా వేములకొండ గ్రామంలో కోటి రూపాయలు నిధులు కేటాయించి అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం నిర్వహించినారు వేములకొండలో ఉన్న హాస్పిటల్ ను సందర్శించినారు హాస్పిటల్కు ప్రత్యేకంగా 10 లక్షల రూపాయలు నిధులు కేటాయించినారు. అనంతరం అరూరు గ్రామంలో మరియు వేములకొండ గ్రామంలో ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించి మహిళలతో మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో ఆరూరు గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వేములకొండ గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల వెంకటేశం సమక్షంలో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కనుకల కిష్టయ్య సమక్షంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## వలిగొండ మండలం వైస్ ఎంపీపీ ఆర్థిక సహాయం అందజేత.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 25.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగె%శీ% గ్రామంలోని బోడ్డు అంజమ్మ గారు స్వర్గస్తులైనారు చింతిస్తున్నాము వారి కుటుంబానికి వలిగొండ మాజీవైస్ఎంపీపీ ఉమాబాలనరసింహ 5000/- రూ ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు....



**సి.కె న్యూస్, చింతకాని ప్రతినిధి** చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నీ డాక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ లో భాగంగా సాధారణ రోగుల వివరాలను వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు ఏమైనా మందులు కొరత ఉన్నదా పాము కాటుకి కుక్క కాటుకి వ్యాక్సిన్సు అందుబాటులో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. తర్వాత బయట రోగులతో ముచ్చటించి వారి కి ఇంకా ఇబ్బందులు ఉన్నాయా సరైన చికిత్స జరిపి రోగులకు మందులు అందిస్తున్నారని తెలుసుకున్నారు కదా అనంతరం వ్యాక్సిన్ రూమ్ లో ఐ ఎల్ ఆర్ డీ ఫ్రీజరు టెంపరేచర్ గురించి పరిశీలించి సిబ్బందికి తగి సూచనలు చేసినారు. తర్వాత సిబ్బందికి సూచనలు ఫేషియల్ అటెండెన్స్ తప్పనిసరిగా సమయపాలన పాటించి విధులకు హాజరు కావలసిందిగా కోరనైనది అదేవిధంగా మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ కి అన్ని కార్యక్రమాల మీద 100% టార్గెట్లు పూర్తయి విధంగా సిబ్బందికి తగు సూచనలు చేయాలని తెలియజేసినారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అవసరమైతే హై రిస్క్ కేసులు అయితేనే తప్ప ఆపరేషన్లు కు ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించినారు.

## జగన్నాధపురంలో.. గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉపముఖ్యమంత్రి ఆర్థిక%ు% విద్యుత్ శాఖ మంత్రి వర్యులు భట్టి విక్రమార్క ఆదేశానుసారం తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరలను జగన్నాధపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.. పంపిణీ చేసారు.

ఈ సందర్భంగా బందెల నాగార్జున మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క మహిళల కోసం, ప్రజా పాలనలో, ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు, వడ్డీ లేని రుణాలు, ఆడబిడ్డలు తల ఎత్తుకొని విధంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలిస్తుందని. పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరలు అందుకున్న మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో.. గ్రామ కార్యదర్శి చామర్తి కృష్ణమాచారి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరువురి వెంకటేశ్వర్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యరమల ప్రసాద్ మండెపూడి కిషన్ రావు, గ్రామ దీపిక కాసిమాల గీత, సింగ్ కిషోర్,బీసీ సెల్ నాయకులు వజ్రాల వెంకటేశ్వర్లు, ఎస్కే సైదా, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పొద్దుటూరు గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం పొద్దుటూరు గ్రామంలో. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం. ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలోద చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ గ్రామ పార్టీ అధ్యక్షులు. పెన్నం బ్రహ్మచారి ఇందిరమ్మ కమిటీ సభ్యులు తుడుం స్వామి. కొల్లి నాగమ్మ. గుర్రం సంధ్య. మరియు.

వివిధ హెూదాలో ఉన్న గ్రామ కాంగ్రెస్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన నాగిలిగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన గ్రామ శాఖ అధ్యక్షుడు పగడాల రాధాకృష్ణ మాజీ సర్పంచ్ జమ్మల కృష్ణారెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏపూరి సత్యం ఉపాధ్యక్షుడు రాజశేఖర్ పంది మురళి మరియు ఇతర నాయకులు రవీంద్రబాబు మద్దిన్నే బసవయ్య గడ్డం శ్రీను మరియు ఐకెపి వివో సభ్యులు గ్రామ దీపిక షేక్ నుస్రత్ పాల్గొని చీరలుపంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## నేరేడ గ్రామంలోఇందిరమ్మ చీరలు పంపిణీ.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ఇందిరాగాంధీ జయంతి హైదరాబాదులో మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు రాష్ట్రమంతటా మహిళలకు చీరలు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది చింతకాని మండలం నేరడ గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణి కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ సిపిఐ పార్టీ నాయకులు ఉన్నారు సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి షేక్ దస్తగిరి కోట నాగేశ్వరరావు షేక్ బాబు బత్తుల కృష్ణ శ్రీనుచారి రామాచారి గ్రామ దీపిక ముత్తమాల రాజు తదితరులు పాల్గొన్నారు

## కేతేపల్లి భాస్కర్ రావు ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ..



**తల్లాడ నవంబర్ 25 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఇందిరమ్మ చీర సారె పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తల్లాడలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతేపల్లి భాస్కర్ రావు ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల్లో ఉన్న మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే ఉద్దేశంతో మహిళలకు వడ్డీ లేని రుణాలు తదితర సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు మందలించడంతో మనస్థాపం చెంది, యువకుడు ఆత్మహత్య



**నవంబర్ 25 (సీ కే న్యూస్) చేగుంట :** మెదక్ జిల్లా చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో,విషాద ఛాయలు, తల్లిదండ్రులు మందలించడంతో ఆత్మహత్య చేసుకున్న ఘటన చేగుంట మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మాటం జస్వంత్ (17) తన తల్లి మందలించడంతో తీవ్రంగా మనస్తాపం చెంది, ఇంటిలో ఫ్యాన్ కి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు,. సమాచారం తెలుసుకున్న చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించి మృతదేహాన్ని తూప్రాన్ ఏరియా హాస్పిటల్ కి తరలించారు.మాటం జస్వంత్ మృతితో గ్రామంలో విషాదఛాయలతో

## జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి సమక్షంలో ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 25.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో మొగిలిపాక గ్రామములో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి , భువనగిరి శాషణ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి
ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ పేరు మీద మహిళ సంఘాలకు చీరలు పంపిణి చేయడం జరిగింది.ఈ కర్యక్రములో మహిళ సంగం అధ్యక్షురాలు మర్ల పుష్పలత మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకులు మామిడి సత్తిరెడ్డి , గ్రామశాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్ ,, మరియు ముద్దసాని జైపాల్ రెడ్డి ,, గుండాల ఐలయ్య గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు మహిళసంగం సభ్యులు మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.

# మహిళలను మహారాణులను చేస్తాం...

- మహిళల ఆత్మ గౌరవానికి ప్రతికగా ఇందిరమ్మ చీరల పంపిణీ...
- చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**పెబ్బేరు నవంబర్25 (సి కే న్యూస్)** రాష్ట్రంలో ఉన్న మహిళలను మహారాణులను చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని వల్లపురెడ్డి పంక్షన్ హాల్ లో పెబ్బేరు, శ్రీ రంగాపురం మండలాల మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీట వేశామని,కోటి మంది మహిళలను కోటిశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. బస్సులకు మహిళలను యజమానులను చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.రాష్ట్రంలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్ 9న మొదటి సంతకం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ఫైల్ మీద చేయడం జరిగిందన్నారు.ఇప్పుడు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు సారె పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు.సిరిసిల్ల నేత కార్మికుల ద్వారా నేసిన చీరలను మహిళలకు పంపిణీ చేస్తుందని చెప్పారు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ...ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తిలో భాగంగా మహిళలకు నాణ్యమైన చీరలను అందజేస్తుందని చెప్పారు. ఈ చీరలను ప్రతి జిల్లా నుంచి మహిళా సమాఖ్య అధ్యక్షులు హైదరాబాదుకు వెల్లి ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. ఈ చీరలను రూపొందించడం కోసం 10,000 మంది నేతన్నలు శ్రమించారని కలెక్టర్ గుర్తు చేశారు. జిల్లాలో మహిళా సంఘం సభ్యులు ప్రతి ఒక్కరికి చీర ఇవ్వడం జరుగుతుందని, సంఘంలో లేని మహిళలను సైతం సంఘంలో చేర్చుకొని చీర ఇవ్వడం జరుగుతుందన్నారు.
అదేవిధంగా త్వరలోనే జిల్లా కేంద్రంలో నిర్మించ తలపెట్టిన మహిళా సమాఖ్య భవనం త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు. అదేవిధంగా నారాయణపేట జిల్లాలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసిన విధంగానే పెబ్బేరులో సైతం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదినీ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ కోదండరాంరెడ్డి,మాజీ ఎంపీపీ పద్మ వెంకటరమణ,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, బి.రాంచంద్రారెడ్డి,గంధం రంజిత్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,పెబ్బేరు పట్టణ మాజీ సర్పంచ్ అక్కి సుశీల,కౌన్సిలర్ అక్కమ్మ, సురేందర్ గౌడ్, బూరమోని రాములు యాదవ్,యుగంధర్ రెడ్డి,దయాకర్ రెడ్డి,తాసిల్దార్ మురళి గౌడ్, ఏపిఎం శ్రీనివాస్ ఏపీఎం శ్రీనివాస్ మరియు మండల నాయకులు,మహిళా సమాఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు








## చందాయిపేట లోఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించిన హౌసింగ్ ఏఈ రియాజుద్దీన్



**నవంబర్ 25 (సి కే న్యూస్) చేగుంట** :చేగుంట మండలంలోని చందాయిపెట్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద 30 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు,
ఇందిరమ్మ కమిటీ సభ్యులతో హౌసింగ్ ఏఈ రియాజుద్దీన్ సమావేశాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయడం విషయమైసమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఏఈ రియాజుద్దీన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో భాగంగా లబ్దిదారులకు ఎదురవుతున్న సమస్యలను లబ్ధిదారులతో అడిగి తెలుసుకున్నారు.
ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యి ఇప్పటివరకు మార్కింగ్ చేయని లబ్దిదారులతో ఆయన చర్చించారు. త్వరగా మార్కింగ్ పనులను పూర్తి చేసుకోవాలన్నారు. మార్కాట్ చేసి ఇప్పటివరకు ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించనిలబ్దిదారులు నిర్మాణాలను ప్రారంభించాలని సూచించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు హౌసింగ్ ఏఈ ని మాకు కేవలం ఇసుక తోనే ఇబ్బంది అవుతుందని మాకు త్వరలో ఈ సమస్యను పరిష్కరించాలని కోరగా, వెంటనే స్పందించిన ఏ ఈ మీకు రెండు రోజుల్లో ఎంపీడిఓ తో మాట్లాడి ఇసుక ఇస్తానని చెప్పారు
ఈ సమావేశంలో గ్రామపంచాయతీ సెక్రటరీ కృష్ణ, హౌసింగ్ ఏఈ రియాజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాబ్ మేళా నిర్వహణ .... జిల్లా ఉపాధి అధికారి శ్రీరామ్

- మహిళా అభ్యర్థులు మాత్రమే హాజరు కావాలి
- ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ

**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం, అక్టోబర్ -26:**జిల్లాలోని నిరుద్యోగ మహిళలు (ఫీమేల్ అభ్యర్థులు) ప్రైవేట్ రంగం ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ఉద్యోగాలు కల్పించుటకు నేడు (నవంబర్ 26)న బుధవారం ఉదయం 10.00 గంటలకు గాంధీ చౌక్ లోని కోటాక్ మహేంద్ర బ్యాంక్ పైన గల రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్, ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.
రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో లైఫ్ ప్లానింగ్ ఆఫీసర్ పోస్టులకు ఏదేని డిగ్రీ అర్హత గల 25 నుండి 55 సంవత్సరాల వయస్సు గల మహిళలు మాత్రమే అర్హులని, ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని అన్నారు.
మొత్తం 20 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల మహిళలు హాజరు కావాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9393566588 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

**ఎన్నికల సన్నద్ధతపై నోడల్ అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్-26:**
జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, స్థానిక సంస్థల ఎన్నికల నోడల్ అధికారులతో మంగళవారం ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు.
స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ప్రతి అధికారి ఎన్నికల నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎఫ్ఎస్ టి టీములు, జోనల్ అధికారులు, రూట్ అధికారులకు ఎన్నికల విధుల నిర్వహణకు కావాల్సిన వాహనాల ఏర్పాట్లు చేయాలన్నారు. వాహనాల ఆవశ్యకత ను బట్టి ఏర్పాట్లు ఉండాలన్నారు. రవాణా, విద్యాశాఖ, పంచాయతీ శాఖలు వాహనాల ఏర్పాట్లపై సమన్వయం చేసుకోవాలన్నారు. ఎఫ్ఎస్ టి, ఎస్ఎస్ టి లకు సంబంధించి 15 బృందాల ఏర్పాటు చేయాలన్నారు. మండల అభివృద్ధి అధికారులతో సమన్వయం చేసుకొని బృందాల ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల సిబ్బంది భోజనాలు, టిఏ లపై ఖర్చుకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక చేయాలన్నారు. ఎంసిఎంసి కమిటీ ఏర్పాటు చేసి, ఖర్చుపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నోటిఫికేషన్ నాటి నుండి ఖచ్చితంగా అమలు చేయాలన్నారు.
ఎన్నికల సామాగ్రి సేకరణ పూర్తిచేయాలన్నారు. పీవో, ఏపీవో ల ర్యా%శీ%డమైజేషన్ ప్రక్రియ నిబంధనల మేరకు చేపట్టాలన్నారు. శిక్షణా కార్యక్రమాలు పకడ్బందీగా పూర్తిచేయాలన్నారు.
పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, జిల్లా కేంద్రంలో ఎన్నికల కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయాలన్నారు. బ్యాలెట్ పేపర్ ముద్రణకు చర్యలు తీసుకోవాలని, అవి ఎట్టి పరిస్థితుల్లో బయటకు పోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యం లో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్ బృందాలు మరింత విస్తృతంగా విధులు నిర్వహించాలని అన్నారు.
ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, ఎంవిఐ వెంకటరమణ, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, డిసిఓ గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ గా తాడేపు వెంగళరావు, నియమితులు అయ్యారు



**నవంబర్ 25 (సి కే న్యూస్) చేగుంట** :చేగుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన తాడేపు వెంగల్ రావు ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మండలంలో సిహెచ్ శ్రీనివాస్ రెడ్డికి మండలంలో తన వంతుగా
కాంగ్రెస్ పార్టీ కి సేవలు అందించారు, ఈ సందర్భంగా తాడేపు వెంగళరావు మాట్లాడుతూ తనకు ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మరియు కృషిచేసిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి వివేక్ కి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కి, మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కి, చేగుంట మండల కమిటీకి నాయకులకు కార్యకర్తలకు పేరు పేరున ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు,

## అనంతసాగర్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్



**నవంబర్ 25 (సి కే న్యూస్) చేగుంట:** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని అనంతసాగర్ గ్రామపంచాయతీ కార్యాలయ పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలకు ఇందిరమ్మ చీరలను అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మసాయిపెట్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి లబ్దిదారుకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని, స్వయం సహాయక సంఘాల ద్వారా మరింత శక్తివంతంగా నిలవాలనే లక్ష్యంతో ఇలాంటి పంపిణీ కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వివో, విఓఏలు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 4782 మహిళా సంఘాలకు 4 కోట్ల 99 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణ సొమ్ము జమ
- ఒక్కరోజే జిల్లా వ్యాప్తంగా 19 వేల 670 ఎస్.హెచ్.జి. లకు 19 కోట్ల 27 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణీ.
- మధిర నియోజకవర్గం లోని మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి మధిర, నవంబర్ -26**మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

మధిర పట్టణం దెందుకూరి రోడ్ లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు మంగళవారం నిర్వహించిన మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. మధిర నియోజక వర్గం సంబంధించి 4782 మహిళా సంఘాలకు 4 కోట్ల 99 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల సొమ్ము పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళలు ప్రాధాన్యతగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఇందిరాగాంధీ జయంతి నాడు ప్రారంభించి 4 రోజులలో దాదాపు 4 లక్షల చీరల పంపిణీ పూర్తి చేశామని అన్నారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 60 కోట్ల రూపాయలను మహిళా సంఘాలకు వడ్డి లేని రుణం పథకం క్రింద పంపిణీ చేశామని అన్నారు. నేడు జిల్లా వ్యాప్తంగా 19 వేల 670 ఎస్.హెచ్.జి. లకు 19 కోట్ల 27 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణికి ఏర్పాటు చేశామని తెలిపారు. మధిర నియోజకవర్గ పరిధిలో ఇందిరా మహిళా డెయిరీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 250 పాడి పశువులు పంపిణీ చేశామని అన్నారు.

ఇందిరా మహిళా డెయిరీ క్రింద పాడి పశువుల పంపిణీ రెండవ విడత త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. బోనకల్ మండలంలో కోటి 75 లక్షలతో 9 ఎకరాల విస్తీర్ణంలో పాల ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. 2 కోట్ల వ్యయంతో 2 మెగా వాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు.

మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించి ఉచితంగా బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకున్నట్లు, రాష్ట్రానికి ఆదర్శంగా మధిర నియోజకవర్గ మహిళలు ఎదగాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మధిర నియోజకవర్గంలోని మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీసీఇవో దీక్షారైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, మధిర మండల తహసీల్దారు రాంబాబు, మధిర మార్కెట్ కమిటి చైర్మన్ బండారు నరసింహారావు, ఆత్మా కమిటి చైర్మెన్ కర్నాటి కోటేశ్వరరావు, ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్, చావా రామకృష్ణ రావు, సూరం కిషోర్, రామకోటేశ్వరరావు, మండల సమాఖ్య సభ్యులు, మహిళలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల కోసం 3 నెలల ప్రత్యేక కార్యక్రమం... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- మీ డబ్బు, మీ హక్కుపై ఈ నెల 28న జిల్లాలో శిబిరం



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం, నవంబర్- 26:**కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా "మీ డబ్బు, మీ హక్కు" అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి అక్టోబర్ 4 న గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జాతీయ స్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమం అక్టోబర్ 01 నుంచి డిసెంబర్ 31 వరకు మూడు నెలల పాటు కొనసాగుతుందని అన్నారు.

క్లెయిమ్ చేసుకోని బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా తదితరాలను క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో దీనిని చేపట్టారని కలెక్టర్ తెలిపారు. జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ కార్యక్రమం ఆర్థికపరమైన ఆస్తులను ప్రజలు సరైన పద్ధతిలో క్లెయిమ్ చేసుకునేలా చూసుకోవాలన్న ప్రభుత్వ నిబద్ధతను అనుగుణంగా ఉందని తెలిపారు. ఇందులో భాగంగా ఎంసీఏ, ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్ఆర్‌డీఏ, బ్యాంకులు ఉమ్మడి శిబిరాలను నిర్వహిస్తాయని కలెక్టర్ అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలోను ప్రారంభమైన ఈ కార్యక్రమంలో దశలవారీగా జిల్లా స్థాయి శిబిరాలను నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ నెల 28 న (శుక్రవారం) ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆడిటోరియంలో ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఉమ్మడి శిబిరం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు, బ్యాంకు శాఖ, భీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్ సంస్థ, శిభిరంలోని స్టాక్ బ్రోకరేజీ సంస్థ, ఆన్‌లైన్ ద్వారా స్టాక్ బ్రోకర్‌లలో దేనినైనా సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్‌బీఐ ఉద్గమ్ వెబ్‌సైట్ (%ట్ట్రజూం://బఎస్ఘ్రుఎ.తీఎఱ.శీతీస్త్ర.ఱఅ%) ద్వారా పొందొచ్చుని, ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత...

- నగర మేయర్ పునుకొల్లు నీరజ
- వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్ -26**
రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించిందని నగర మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు.

రఘునాథపాలెం రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. ఖమ్మం నియోజక వర్గం సంబంధించి 996 మహిళా సంఘాలకు 99 లక్షల 95 వేల రూపాయల వడ్డీ లేని రుణాల సొమ్ము పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించిందని, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

సన్న బియ్యం ప్రభుత్వం అందించడం ద్వారా ప్రతి పేద కుటుంబానికి నెలకు రెండు వేల రూపాయల వరకు ఆదా అవుతుందని, ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలు పలు చోట్లకు వెళ్లి పని చేసుకునే సౌలభ్యం లభించిందని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తుందని అన్నారు. వడ్డీ లేని రుణాలను మహిళలు తమ వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని అన్నారు. మహిళలు ఐకమత్యంతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప స్థాయికి చేరుకోవాలని మేయర్ ఆకాంక్షించారు.

రఘునాథ పాలెం మండలంలో రైతులకు సాగునీరు అందించేందుకు కార్యాచరణ మంత్రివర్యులు అమలు చేస్తున్నారని, ఇక్కడే సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల, స్వామి నారాయణ విద్యాసంస్థలు, మెడికల్ కళాశాల సైతం ఏర్పాటు అవుతున్నాయని అన్నారు. పిల్లలను మంచిగా చదివించి, ఉన్నతులను చేయాలన్నారు.

కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ మాట్లాడుతూ, ఖమ్మం నియోజక వర్గానికి సంబంధించి 1395 మహిళా స్వయం సహాయక సంఘాలకు గాను, 996 సంఘాలకు 99.95 లక్షల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. వచ్చిన డబ్బును స్వయం సహాయక సంఘ సభ్యులు ఒక గ్రూప్ గా కూర్చొని, ఆలోచన చేసి, సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మనకు ఇచ్చిన దానిని పదింతలు చేసేలా కార్యాచరణ చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ వై. హన్మంత రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ యం. అపూర్వ, కార్పొరేటర్లు లక్ష్మి, నీరజ, వైష్ణవి, రఘునాధపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, ఏపిఎం జ్యోతి, మండల సమాఖ్య బాధ్యులు శ్రీలక్ష్మి, ఉపేంద్రమ్మ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాణం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్.

దిగ్విజయంగా యూనిటీ మార్చ్ పాదయాత్ర ప్రారంభించిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**నవభారత నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన మహా వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన అడుగుజాడలలో ప్రతి ఒక్కరు పయనించాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం జిల్లా సర్దార్ పటేల్ స్టేడియం ఆవరణంలో కేంద్ర యువజన సర్వీసులు మరియు క్రీడా వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ ఖమ్మం సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు శ్రీ వద్దిరాజు రవిచంద్ర సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికు పూలమాలవేసి నివాళులర్పించి, ఐక్యత పాదయాత్ర ను జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజ్యసభ సభ్యులైన వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ భారత దేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని, ఎన్ని భాషలు మాట్లాడిన ఎన్ని ప్రాంతాలు ఉన్న మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ కృషి చేశారన్నారు. భారత దేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడానికి ప్రతి పౌరుడు దేశీయ ఉత్పత్తులను ఉపయోగించుకోవాలని, దేశానికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిచే ఐక్యత(ఆత్మ నిర్భర్భారత్) ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా మేరా యువభారత్ ఖమ్మం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ శ్రీ అన్వేష్ చింతల మాట్లాడుతూ యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, మేరా యువ భారత్ ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్ 2025 అనేది సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించబడే ఒక కార్యక్రమం అని అన్నారు. ఈ మార్చ్, ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్ స్ఫూర్తిని జరుపుకుంటూ దేశ ఐక్యతను చాటి చెబుతుందని అన్నారు. ప్రతీ జిల్లా వ్యాప్తంగా యూనిటీ మార్చ్ నిర్వహించడం జరుగుతుందనీ దీనిలో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రం లో నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. డిపిఆర్ఓ గౌస్ పాషా పంపిన కళాకారుల బృందం దేశభక్తి గేయాలతో ఆకట్టుకోగా, ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు ప్రదర్శించిన కోయ మరియు లంబాడి నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెవీలియన్ గ్రౌండ్స్ లో 150 ఆకారంలో ఎన్సిసి క్యాడెట్స్ , వారి చుట్టూ మానవహారంగా మిగతా యువత ఏర్పడి మాదకద్రవ్యాల నిర్మూలనకై నశా ముక్త్ భారత అభియాన్ ప్రతిజ్ఞ చేసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా ముగించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పూర్వ ఎమ్మెల్సీ శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి , డి.వై.ఎస్.ఓ తుంబూరు సునీల్ రెడ్డి , జిల్లా ఎన్.ఎస్.ఎస్ కన్వీనర్ డా. నార్సింగి శ్రీనివాసరావు , ఖమ్మం ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ కె.రజని , ఖమ్మం ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ తరపున ఏ సి ఎం ఓ పి ఎం అర్ సి ఎల్.రాములు , హెచ్ డబ్ల్యు ఓలు నరసింహ మరియు బాలాజీ , మేరా యువభారత్ ఖమ్మం జిల్లా ఎకౌంట్స్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్ కమరతపు భాను చందర్ , కన్వీనర్ నాయుడు రాఘవరావు ,కో-కన్వీనర్ రవి రాథోడ్ , తొండపు సైదేశ్వరరావు, ఖమ్మం క్రీడా శాఖ మేనేజర్ ఆర్. ఉదయ్ కుమార్ , టేబుల్ టెన్నిస్ కోచ్ సాంబమూర్తి, వాలీబాల్ కోచ్ నాగరాజు , ఎన్సిసి 11టి బెటాలియన్ తరపున క్యాడెట్స్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, యువజన సంఘాల అధ్యక్షులు సయ్యద్ షారుక్ ఇమ్రాన్, చింతమల పాపయ్య, కిషోర్ మరియు మెప్మా తరపున మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సుమారు 600 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 27, 28 తేదీలలో జిల్లా స్థాయి ఫిలాటెలీ ప్రదర్శన నిర్వహణ...

ఖమ్మం డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ వీరభద్ర స్వామి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్-26:**
నవంబర్ 27, 28 తేదీలలో జిల్లా స్థాయి ఫిలాటెలీ ప్రదర్శన డి.పి.ఆర్.సి. సెంటర్ లో నిర్వహించడం జరుగుతుందని ఖమ్మం డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ కె. వీరభద్ర స్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఖమ్మం జిల్లా స్థాయి ఫిలాటెలి ప్రదర్శన రెండు రోజులూ ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు తెరిచి ఉంటుందని, నవంబర్ 28న మధ్యాహ్నం 3.00 గంటల నుండి ముగింపు కార్యక్రమం జరుగుతుందని అన్నారు.

ఈ పోటీ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుండి స్టాంపుల సేకరణను ప్రారంభించిన, ఫిలాటెలీ గురించి అవగాహన ఉన్న జూనియర్ కేటగిరీ (18 సంవత్సరాల వరకు ఫిలాటెలిస్టులు), సీనియర్ కేటగిరీ (18 ఏళ్ల పైబడిన ఫి లాటెలిస్టులు), పాఠశాల వర్గం (ఒక విభాగం, తరగతి, పాఠశాలలోని అనేక మంది విద్యార్థులు తయారుచేసిన సామూహిక ప్రదర్శనలు) మధ్య ఉంటుందని అన్నారు.

కాంపిటీటివ్ క్లాస్ కు దరఖాస్తు కనీసం 3 ఫ్రేమ్ లు (48 షీట్లు %ూ%4 సైజు), గరిష్టంగా 5 ఫ్రేమ్ లు (80 షీట్లు-%ూ%4 సైజు) ఉండాలని, జూనియర్ కాంపిటీటివ్ క్లాస్ లో కనీసం 1, గరిష్టంగా 2 ఫ్రేమ్ లు ఉండవచ్చని, జూనియర్ కేటగిరీకి ప్రవేశ రుసుము లేదని అన్నారు.

ఎంట్రీ ఫారాలు ఖమ్మం,కొత్తగూడెం, భద్రాచలం తపాలా కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎంట్రీ ఫారాలను %నశీస్త్రఘ్రుఎమ్ఘ్రుఎ.ఖజూఏఅఅఎఖుజూశీర్.స్త్రశీజ.ఱఅ% కు కూడా ఇమెయిల్ చేయవచ్చని తెలిపారు.

"ఫిలాటెలీ ప్రదర్శనలో" భాగంగా నవంబర్ 27న లెటర్ రైటింగ్ కాంపిటీషన్, క్విజ్, 28న ఎస్సే రైటింగ్ కాంపిటీషన్, స్టాంప్ డిజైన్ కాంపిటీషన్ లు జరుగుతాయని, దీని ద్వారా పిల్లలు ఫిలాటెలీ, దాని ప్రాముఖ్యతపై విస్తృత జ్ఞానాన్ని పొందుతారని తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- విద్యార్థుల నైపుణ్యానికి కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం
- పదవతరగతి ప్రాక్టీస్ పరీక్షలు రాయడం వల్ల ఒత్తిడి దూరం అవుతుంది
- మధిరలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న బోజనం చేసిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్ -26**
ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, మంచి ఆరోగ్యం ఉంటేనే పిల్లలు చదువు మీద శ్రద్ధ చూపెడతారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

మంగళవారం మధిర నియోజకవర్గం లో జిల్లా కలెక్టర్ పర్యటించారు. మధిర మండలంలోని క్రిష్టాపురంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులం ను కలెక్టర్ సందర్శించారు. పరిసరాలను తిరుగుతూ, పడకగదులు, బాత్ రూంలు, త్రాగునీరు, వంటగదులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం ఏలా ఉంటుంది, రుచిగా కూరలు పెడుతున్నారా, మెనూ ప్రకారం భోజనం, గుడ్డు, చికెన్ కర్రీ వడ్డిస్తున్నారా, పప్పు, సాంబారు నాణ్యంగా ఉంటున్నాయా అని కలెక్టర్ భోజనం చేస్తూ, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత పదవ తరగతి గదిలో విద్యార్థులకు పరీక్షలకు సంసిద్ధంగా ఉండేందుకు పలు సూచనలు చేశారు.

అనంతరం మునగాల కృష్ణాపురంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి, ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టిక, రుచికరమైన ఆహారం అందించాలని, నాణ్యతలో ఏలాంటి లోపం ఉండవద్దని అన్నారు. గురుకుల పాఠశాలలో అందించే ఆహారంతో మంచి ఆరోగ్యంతో విద్యార్థులు చదువు పై దృష్టి పెడతారని వివరించారు.

మనకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులలో ఉన్న నైపుణ్యానికి కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని అన్నారు.

10వ తరగతి మెయిన్ పరీక్షల కంటే ముందు వీలైనంత మేర అధిక సంఖ్యలో ప్రీ ఫైనల్ పరీక్షలు రాయాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షలు అధికంగా రాయడం వల్ల తుది పరీక్షలను ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా రాయగలుగుతామని అన్నారు. మనం చదివిన దానికంటే రాసిన అంశాలు అధికంగా గుర్తుండిపోతాయని కలెక్టర్ తెలిపారు.

విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టి భోదన చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జడ్పీసీఇవో దీక్షా రైనా, మధిర తహసీల్దారు రాంబాబు, హెడ్ మాస్టర్ రాములు, సైదులు, టీచర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చెత్తను వేయకుండా సూపర్ ప్లాన్

ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేయకుండా నివారించేందుకు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కొత్త ఆలోచన చేసింది. స్థానికుల సహకారంతో దీనిని అమలు చేస్తోంది. చెత్త వేసే ప్రదేశాలను శుభ్రపరిచి.. దేవుడి ఫోటోలు, మొక్కల కుండీలు, ముగ్గులు ఏర్పాటు చేస్తున్నారు. దీని ద్వారా ఆ ప్రదేశంలో మరోసారి చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటున్నారు. కొన్ని ప్రదేశాల్లో ఇది మంచి ఫలితాలు ఇవ్వటంతో త్వరలోనే విశాఖ నగరం మొత్తం అనుసరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.వీధుల్లో నడిచివెళ్లేటప్పుడూ.. కొన్నిసార్లు గోడలపై గమనించే ఉంటారు.. ఇక్కడ మూత్రం పోసిన వాడు గాడిద. ఇక్కడ చెత్త వేస్తే శిక్షార్హం.. అంటూ కొటేషన్లు, హెచ్చరిక బోర్డులు గమనించే ఉంటారు. ఎవరెన్ని కొటేషన్లు రాసినా.. అధికారులు ఎన్ని హెచ్చరికలు చేసినా కొంతమంది మాత్రం పద్ధతి మార్చుకోరు. పరిశుభ్రతతో పనిలేదు.. అధికారుల హెచ్చరికలతో అస్సలు అవసరం లేదు.. తమ పంథా తమదే.. తమ పని తమదే. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు.. చెత్త వేసేస్తూ ఉంటారు. ప్రభుత్వం ఇంటింటికీ చెత్త సేకరణ జరుపుతున్నా.. చెత్త కుండీలు ఏర్పాటు చేసినా కూడా ఇలాంటి వారిలో మార్పులు ఆశించడం అత్యాశే అవుతోంది. కాలనీలలోని ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు, చెత్తను పారబోస్తూ అపరిశుభ్ర వాతావరణానికి కారణమవుతున్నారు. అలాంటి చోట్ల అధికారులు బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ ఇలాంటి వారిలో ఎలాంటి మార్పూ లేదు.దీంతో ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) ఓ సరికొత్త ఆలోచన చేసింది. స్థానికుల సహకారంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తోంది. ఎక్కడైతే వ్యర్థాలను పారేస్తున్నారో అలాంటి ప్రదేశాలను గుర్తించి.. ఆ ప్రాంతాన్ని పరిశుభ్రం చేస్తున్నారు. ఆ తర్వాత దేవుడి ఫోటోలు పెట్టి.. ముగ్గులు వేస్తున్నారు. మరికొన్ని చోట్ల కుండీలలో మొక్కలు ఉంచుతున్నారు. ప్రయోగాత్మకంగా కొన్ని చోట్ల ఈ పద్ధతి అనుసరించగా సత్ఫలితాలు వచ్చాయి. అందుకే విశాఖపట్నం నగరం మొత్తం ఈ విధానం అనుసరించాలని జీవీఎంసీ ఆలోచనలు చేస్తోంది. దేవుడి ఫోటోలు పెట్టడం, ముగ్గులు పెట్టటంతో చెత్త వేసేవారిలో మార్పు వస్తోంది. తమ చర్యలను విరమించుకుంటున్నారు. దీంతో విశాఖపట్నం మొత్తం ఈ కార్యక్రమం అమలు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ వార్డులో ఉన్న ఎంవీపీ కాలనీ సెక్టార్%–%9లో ఇటీవల జీవీఎంసీ ఈ కార్యక్రమం నిర్వహించింది. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పరిసరాలను నిర్వహించడంపై స్థానికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్పొరేటర్ గోలగాని మంగవేణి ప్రజలు తమ పరిసరాలను చెత్త లేకుండా ఉంచుకోవాలని కోరారుచెత్త వేసే ప్రాంతంలో శుభ్రం చేసి ముగ్గులు వేశారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను పారేసే వారిపై కఠినమైన జరిమానాలు విధిస్తామని జీవీఎంసీ అధికారులు హెచ్చరిస్తున్నారు. పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. అలా కాదని నిబంధనలు అతిక్రమించి చెత్త వేస్తే వేయి రూపాయలు జరిమానా విధిస్తామని హెచ్చరిస్తున్నారు.

# విశాఖపట్నంలో కొత్త జోష్



విశాఖపట్నంలో పర్యాటకుల సందడి అమాంతం పెరిగింది. ఐటీ, పరిశ్రమల రాకతో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. వారాంతాల్లో బీచ్‌లు కళకళలాడుతున్నాయి. వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ యాక్టివిటీస్ ఊపందుకున్నాయి. కార్డేలియా లగ్జరీ షిప్ రాకతో పాటు, హెలీ టూరిజం, గోల్ఫ్ కోర్సులు, స్నో పార్కులు వంటి అనేక ఆకర్షణలు రానున్నాయి. విశాఖను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.విశాఖపట్నంలో పర్యాటకుల సందడి పెరిగింది. ఐటీ కంపెనీలు, పరిశ్రమలు రావడంతో నగరంలో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. ముఖ్యంగా వారాంతాల్లో బీచ్‌లు సందర్శకులతో కళకళలాడుతున్నాయి. దేశ విదేశాల నుంచి కుటుంబాలు ఇక్కడికి వస్తున్నాయి. బీచ్‌లకు మాత్రమే పరిమితం కాకుండా, కొత్త రకాల పర్యాటకాన్ని పరిచయం చేయడానికి సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. దీంతో నగరంలో వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ యాక్టివిటీస్ మరింత ఊపందుకున్నాయి.ఈ డిసెంబరులో కార్డేలియా లగ్జరీ షిప్ విశాఖపట్నం రానుంది. ఈ షిప్ రెండు, మూడు రోజుల పాటు విశాఖపట్నం క్రూజ్ టెర్మినల్‌లో నిలుపుతారు. విశాఖ-చెన్నై-అండమాన్ మధ్య నడిచేలా ప్యాకేజీలను ప్రణాళిక చేస్తున్నారు. ఇది అమల్లోకి వస్తే, ఈ షిప్ తరచుగా రాకపోకలు సాగిస్తుంది. విశాఖ తీరం వాటర్ గేమ్స్‌కు అనుకూలంగా ఉంటుంది. అందుకే సర్ఫింగ్, స్కూబా డైవింగ్, కయాకింగ్ వంటి వాటిపై ప్రజలు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. వీకెండ్‌లో ఆన్‌లైన్ వెబ్‌సైట్లలో వీటి గురించి సెర్చ్ ఎక్కువగా ఉందట. రుషికొండ, భీమిలి, సాగర్‌నగర్ వంటి ప్రాంతాల్లో మరికొన్ని వాటర్ గేమ్స్ ఏర్పాటు చేయనున్నారు.అడ్వంచర్ గేమ్స్‌తో పాటుగా విశాఖపట్నం, అరకు ప్రాంతాల్లో హెలీ టూరిజం మళ్లీ ఊపందుకోనుంది. ఈ కొత్త హెలీ టూరిజం ప్రాజెక్టులో భాగంగా, గోల్ఫ్ కోర్సులు, స్నో పార్కులు, గోకార్టింగ్, మ్యూజియాలు, వాటర్ పార్కులు, థీమ్ బేస్డ్ పార్కులు వంటి అనేక ఆకర్షణలు రానున్నాయి. అంతేకాకుండా, హైథ్రిల్ రైడ్స్, జిప్‌లైన్, జెయింట్ స్వింగ్స్ వంటి సాహస క్రీడలు కూడా అందుబాటులోకి వస్తాయి. ఈ కార్యక్రమాలన్నీ పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించేలా రూపొందిస్తున్నారు.గతంలో వీఎంఆర్‌డీఏ హెలీ టూరిజం నడిపినప్పుడు, నగరం చుట్టూ తిరగడానికి టికెట్ ధర రూ.2,500గా ఉండేది. అరకులో కూడా పర్యటించేలా అప్పట్లో ఆలోచనలు కూడా చేశారు. విశాఖ ఉత్సవ్‌లో ఈ సేవలు కొనసాగాయి.. కానీ ఆ తర్వాత నిలిచిపోయాయి. ఇప్పుడు విహంగ్ అడ్వంచర్స్ సంస్థతో ఒప్పందం కుదరడంతో, మళ్లీ ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇది పర్యాటక రంగంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని భావిస్తున్నారు.విశాఖపట్నం అడ్వంచర్ గేమ్స్‌కు అనుకూలమని భావిస్తున్నారు. అందుకే ఇప్పటికే అక్కయ్యపాలెం దగ్గర అడ్వెంచర్ థ్రిల్ సిటీ నడుస్తోంది. విశాఖపట్నం మాత్రమే కాదు విజయవాడలోని భవానీ ఐలాండ్‌లో థ్రిల్ సిటీని పీపీపీ విధానంలో నిర్మిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం స్థలం కూడా కేటాయించింది. విశాఖపట్నంలో వాటర్‌స్పోర్ట్స్, ప్రొఫెషనల్ గోకార్టింగ్ ఎరీనా ఏర్పాటు చేసే దిశగా ప్లాన్ చేస్తున్నారు. మొత్తం మీద విశాఖపట్నానికి పర్యాటకుల్ని ఆకర్షించేలా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాబోయే రోజుల్లో సాగర తీర నగరంలో పర్యాటకులతో మరింత సందడి కనిపించనుంది.

# మయన్మార్లో 3.8 తీవ్రతతో భూకంపం

మయన్మార్లో సోమవారం సాయంత్రం 3.8 తీవ్రతతో భూకంపం సంభవించింది. సాయంత్రం 5:39 గంటలకు ఈ ప్రకంపనలు నమోదయ్యాయి. భూకంపం 139 కిలోమీటర్ల లోతులో, 24.96 డిగ్రీల ఉత్తర అక్షాంశం మరియు 95.12 డిగ్రీల తూర్పు రేఖాంశంలో కేంద్రీకృతమై ఉంది. ఈ సమాచారాన్ని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ %శ% ద్వారా వెల్లడించింది.

# శ్రీవారి ఆలయం నుండి శ్రీ పద్మావతి అమ్మవారికి సారె

శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన మంగళవారం నాడు పంచమితీర్థం ఉత్సవాన్ని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయం నుంచి సారె ను ఊరేగింపుగా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి తీసుకెళ్లారు. ప్రతి ఏటా పంచమితీర్థం రోజున తిరుమల నుంచి సారె తీసుకెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. ముందుగా శ్రీవారి ఆలయంలో ఉదయం 2.30 నుండి పరిమళాన్ని(నామకోపు, శ్రీ చూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన మిశ్రమం) విమాన ప్రాకారంలో ఊరేగింపు చేపట్టారు. ఆ తరువాత ఉదయం 4.30 గంటలకు తిరుమల శ్రీవారి ఆలయం నుంచి పసుపు, కుంకుమ, ప్రసాదాలు, తులసి, వస్త్రాలు, ఆభరణంతో కూడిన సారె ఊరేగింపు మొదలైంది. సారెను టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగించారు. అనంతరం సారెను అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు. అనంతరం కాలినడకన తిరుమల నుంచి తిరుపతిలోని అలిపిరి వద్దకు తీసుకెళ్లారు. అక్కడినుండి కోమలమ్మ సత్రం, శ్రీ కోదండరామాలయం, శ్రీ గోవిందరాజస్వామి ఆలయం, లక్ష్మీపురం సర్కిల్, శిల్పారామం నుండి తిరుచానూరు పసుపు మండపం మీదుగా ఆలయం వద్ద అమ్మవారికి సారె సమర్పించారు. ఆభరణంతో కూడిన శ్రీవారి సారెను అలిపిరి వద్ద అదనపు ఈవో వెంకయ్య చౌదరి జేఈవో వీరబ్రహ్మంకు అందజేశారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను రద్దు చేయాలి

**ఆర్జీ3 ఓసీ1 లో జేఏసీగా నిరసలు**

**బుధవారం కలెక్టరేట్, సింగరేణి జియం కార్యాలయాలలో నిరసనలో పాల్గొనండి**

**ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్**

కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చడానికి నిరసిస్తూ ఆర్జి3 ఓసి1 సైట్ ఆఫీస్ లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ అధ్యక్షతనఏఐటియుసి, టీబీజీకేఎస్, సిఐటియు కార్మిక సంఘాలు నాయకులు జేఏసీగా ఉద్యోగులతో నల్ల జెండాలు ప్రదర్శించి నాలుగు లేబర్ కోడుల పత్రాలను కాల్చి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. కార్మికహక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను రద్దు చేయాలని గని మేనేజర్ రావుల పాపయ్యకు ఉద్యోగులతో కలిసి మెమొరాండం సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమంలోఐఎన్టియుసి నాయకులు ప్రవీణ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సలీం, రామచంద్రరావు నాగరాజు, రమేష్, రాజన్న, ఏఐటియూసి నాయకులు డిటి రావు, మల్లేష్ యాదవ్, టీబీజీకేఎస్ నాయకులు నాగేల్లి సాంబయ్య, పింగిలి సంపత్ రెడ్డి, అల్లం తిరుపతి, సిఐటియు నాయకులు గని ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగిసిన అమ్మవారి బ్రహ్మోత్సవాలు

## పద్మ పుష్కరిణిలో పుణ్య స్థానాలు ఆచరించిన వేలాది భక్తులు

శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు మంగళవారం ముగిసాయి. ఉదయం అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో పంచమి తీర్థ చక్రస్నాన మహోత్సవం ప్రారంభం అయింది. పద్మ సరోవరంలో అమ్మవారి చక్రస్నాన మహోత్సవంనిర్వహించారు. తిరుమల శ్రీవారి ఆలయం నుండి అమ్మవారికి పసుపు కుంకుమ చీర గాజుల సారే అందించారు. ప్రతి ఏటా అమ్మవారికి శ్రీనివాసుడు సాంప్రదాయ బద్ధంగా సారే పంపుతున్నాడు. అమ్మవారి సారెనుటిటిడి అధికారులు గజరాజుపై ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేర్చాడు. పసుపు మండపంవద్ద అమ్మవారికి స్నపన తిరుమంజనం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో వేలాది భక్తులు పద్మపుష్కరణిలో పుణ్య స్థానాలు ఆచరించారు. పోలీసులు పంచమి తీర్థ చక్రస్నాన మహోత్సవానికి భారీగా భద్రత చర్యలు చేపట్టారు.

# నువ్వే లిక్కర్ రాణివి నీ ఆస్తులు ఎక్కడివి ?

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్పందించారు. నేను నీళ్ల నిరంజన్ రెడ్డి అని పిలిపించుకోలేదు, నువ్వే లిక్కర్ రాణి అని పిలిపించుకున్నావు. నువ్వు ఎత్తకపోతే బోనమే లేనట్టు, నువ్వు ఆడక పోతే బతుకమ్మే లేనట్టు దురహంకారంతో ప్రవర్తిస్తున్నావని మండిపడ్డారు. ఓట్ల కోసం తండాల్లో తిరుగుతుంటే, మీ కేసీఆర్ బిడ్డ సారా దందా చేస్తే ఏం కాదు కానీ మేము సారా కాస్తే అరెస్టు చేయిస్తారా అని నన్ను లంబాడా మహిళలు నిలదీశారు. కేసీఆర్ కూతురు కాబట్టే నీకు ఇంకా గౌరవం ఇస్తూ మాట్లాడుతున్నాము, ఆ గౌరవాన్ని నువ్వు కాపాడుకోవడం లేదు. మేము కేసీఆర్ కి మంచి పేరు తెస్తుంటే, నువ్వు ఆయనను మానసికంగా వేధిస్తున్నావు . ఎవరిని సంతోషపెట్టడానికి కవిత నాపై ఆరోపణలు చేస్తుంది. నీ అహంకారం, నీ చర్యలు కేసీఆర్ ఓటమికి ప్రధాన కారణమయ్యాయని అన్నారు. నాకు ఒక్క వ్యవసాయ క్షేత్రం మాత్రమే ఉంది, నీకు గండిపేటలో విలాసవంతమైన ఫామ్ హౌస్ లేదా? అన్ని పైసలు నీకు ఎక్కడివి? తండ్రి వయసు ఉన్న ఎమ్మెల్యే లను ఇంటికి పిలిపించుకుని, జాగృతిలో చేరాలని అడిగి, ఒప్పుకోని నా లాంటి వాళ్ల మీద ఆరోపణలు వేస్తున్నావని అయన ఆరోపించారు.

# నంద్యాల ఐఎంఏ కు ఉత్తమ శాఖ పురస్కారం

**ఉత్తమ అధ్యక్షుడిగా డాక్టర్ మధుసూదనరావు**

నంద్యాల ఐ.ఎం.ఏ. గత సంవత్సర కాలంలో చేసిన కార్యక్రమాలకు రాజంపేటలో జరిగిన 67వ ఆంధ్ర ప్రదేశ్ ఐఎంఏ రాష్ట్ర సదస్సులో ఐఎంఏ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దిలీప్ బానుశాలి నాలుగు పురస్కారాలు అందజేశారు. మీడియం బ్రాంచ్ విభాగంలో నంద్యాల ఐఎంఏ కు ఉత్తమ శాఖ పురస్కారం, ఉత్తమ అధ్యక్షులుగా డాక్టర్ మధుసూదన రావు, ఉత్తమ సామాజిక సేవల పురస్కారం నంద్యాల ఐఎంఏ మహిళా విభాగానికి దక్కింది. ఐఎంఏ ప్రాంతీయ వైద్య వైజ్ఞానిక సదస్సు నంద్యాల ఐఎంఏ నిర్వహించినందుకు మరొక పురస్కారం అందజేశారు. ఈ పురస్కారాలను గత సంవత్సర కాలంగా నంద్యాల ఐఎంఏ అధ్యక్షులుగా పనిచేసిన డాక్టర్ మధుసూదనరావు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ సహదేవుడు,ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ హరిత,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ వినోద్ కుమార్ లు కలిసి అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ ,డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో నంద్యాల ఐఎంఏ ద్వారా సామాజిక సేవలు, నిరంతర వైద్య విద్యా సదస్సులు, విద్యార్థి అవగాహన సదస్సులు, కళాశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు మొత్తం 146 కార్యక్రమాలు నిర్వహించామని వాటికి రాష్ట్ర ఐ ఎం ఎ గుర్తించి ఈ పురస్కారాలకు అవార్డ్స్ కమిటీ ఎంపిక చేసిందని అన్నారు.భవిష్యత్తులో కూడా నంద్యాల ఐఎంఏ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

ఈ పురస్కారాలు అందుకున్న వారిని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి,నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ మహమ్మద్ రఫీ, సీనియర్ సభ్యులు డాక్టర్ సహదేవుడు తదితరులు అభినందనలు తెలిపారు.

# శాలిబండలో అగ్నిప్రమాదం.. స్పాట్ లో ఒకరి మృతదేహం..

**ప్రమాదం పై పలు అనుమానాలు..**

**అగ్ని ప్రమాదమా?... కుట్రా?..**

పాతబస్తి శాలిబండలో జరిగింది అగ్ని ప్రమాదమా?.. ఏదైనా కుట్రనా? అన్న అనుమానలు వ్యక్తం అవుతున్నాయి. గోమాతి ఎలక్ట్రానిక్ షాపులో అగ్ని ప్రమాదం కారణంగా ఎదురుగా ఉన్న పలు షాపులు ధ్వంసంఅయ్యాయి. భారీ పేలుడు సంభవించడంతో ఎదురుగా ఉన్న జిమ్ లోని ఫాల్ సీలింగ్ పూర్తిగా ధ్వంసం అయింది. పక్కనే ఉన్న మరికొన్ని షాపులలో అద్దాలు పగిలిపోయాయి. రాత్రి 10 గంటల 25 నిమిషాలకి భారీశబ్దం వినపడడంతో ప్రజలు భయందోళనకు గురైయారు. మంటల తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా 8 ఫైర్ ఇంజన్లతో పాటు ఒక ఫైర్ రోబోట్ ను రంగంలోకి దింపారు. షో రూమ్ లో ఫ్రిడ్జ్, గీజర్ల వంటి ఎలక్ట్రానిక్‌వస్తువులు ఉన్న కారణంగా మంటల తీవ్రత ఎక్కువగా వుండింది. మంటలను పూర్తిగా అదుపు లోకి తీసుకున్నప్పటికీ ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ ఉన్న కారణంగా అప్పుడప్పుడు చిన్నగా నిప్పురవ్వలు ఎగసిపడ్డాయి. షోరూమ్ లో ఉన్న ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ పూర్తిగా కాలిపోయాయి. ఎలక్ట్రానిక్ షో రూమ్ పక్కనే ఉన్నటువంటి డ్రెస్సెస్ షాప్ కి కూడా మంటలు వ్యాపించడంతో పలు వాహనాలు కాలీ బూడిదయ్యాయి. అగ్ని ప్రమాద ఘటనలోఒకరు మృతి చెందగా మరొక ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

# హుస్నాబాద్ నియోజకవర్గంలోని మండలాల మహిళ సంఘాలకు నిధులు విడుదల

మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు విడుదల చేసారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం నాడు మినిస్టర్ క్వార్టర్స్ లో హుస్నాబాద్ నియోజకవర్గానికిచెందిన 7 మండలా లకు స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణా లు పంపిణీ చేసారు. హుస్నాబాద్ లోని 7 మండ లాల్లోని 5329 స్వయం సహాయక సంఘాలకు 5 కోట్ల 66 లక్షల 16 వేల రూపాయల వడ్డీరుణాలు చెక్కులు పంపిణీ చేసారు. హుస్నాబాద్ మండలానికి సంబంధించి 445 మహిళా సంఘాలకు 46 లక్షల రూపాయలు, అక్కన్నపేట మండలానికి సంబంధించి 754 మహిళా సంఘాలకు 85 లక్షలరూపాయలు, కోహెడ మండలానికి సంబంధించి 964 మహిళా సంఘాలకు కోటి 18 లక్షల రూపాయలు , చిగురు మామిడి మండలానికి సంబంధించి 821 మహిళా సంఘాలకు 86 లక్షల రూపాయలు , సైదాపూర్ మండలానికి సంబంధించి 703 మహిళా సంఘాలకు 86 లక్షల రూపాయలు, ఎల్కతుర్తి మండలానికి సంబంధించి 775 మహిళా సంఘాలకు 74,42,00 రూపాయలు, భీమదేవరపల్లి మండలానికి సంబంధించి 867మహిళా సంఘాలకు 85 లక్షల 16 వేల రూపాయల చెక్కులు విడుదల చేసారు.



రకుల్ ప్రీత్ సింగ్ సూర్యుడు ముద్దుపెట్టుకున్న లుక్‌లో ఆశ్చర్యపరిచింది

# లంబాడీ లేడీగా మిల్కీబ్యూటీ!



మిల్కీబ్యూటీ తమన్నా ప్రయాణం బాలీవుడ్..టాలీవుడ్, కోలీవుడ్ లో దేదీప్యమానంగా సాగిపోతుంది. నటిగా, నర్తకిగా అన్ని రకాల అవకాశాలు అందుకుంటుంది. మూడు భాషల్లోనూ ఈ తరహా అవకాశాలతో సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ బిజీగా ఉండటం అన్నది తమన్నాకే చెల్లింది. హీరోయిన్ గా అవకాశాలు తగ్గినా? అమ్మడు ఎక్కడా నిరుత్సాహ పడకుండా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంతో? దర్శక, నిర్మాతలు కూడా ఆమె విషయంలో అంతే పాజిటివ్ గా ఉండటం కలిసొచ్చింది. వివాదం లేని నటిగా పేరుండటంతో అవకాశాల పరంగా చాలా మంది

నిర్మాతలకు మంచి ఆప్షన్ గా మారింది.

**రేంజర్ తో తమన్నా రొమాన్స్:**

ప్రతి భావంతురాల్ని ప్రోత్సహించడంలో తప్పేముందని నవతరం దర్శకులు అమ్మడికి మంచి అవకాశాలు కల్పిస్తున్నారు. ప్రస్తుతం తమిళ, హిందీ ప్రాజెక్ట్ లతో క్షణం తిరిక లేకుండా గడుపుతోంది. బాలీవుడ్ లో నాలుగు సినిమాలు..తమిళ్ లో ఓ చిత్రం చేస్తోంది. ఈ నేపథ్యంలో అజయ్ దేవగణ్ హీరోగా నటిస్తోన్న %-%రేంజర్%-% చిత్రంలో హీరోయిన్ గా ఎంపికైందనే ప్రచారం కొన్ని రోజులుగా జరుగుతోంది. తాజాగా అది నిజమేనని మేకర్స్ ధృవీకరించారు. యాక్షన్ అడ్వెంచర్ గా జగన్ శక్తి తెరకెక్కిస్తున్నారు. ఇందులో అజయ్ దేవగణ్ రేంజర్ పాత్రలో కనిపించనున్నాడు.

**ఆ రెండు పాత్రల తర్వాత:**

ఆయనకు జోడీగా తమన్నా? లంబాడీ యువతి పాత్రలో కనిపించనుందిట. అడవిలో సాహసాలు చేసే యువతిగా అమ్మడు కనిపించనుందని వినిపిస్తోంది. హీరో పాత్రకు ధీటుగా తమన్నా పాత్ర ఉంటుందని చిత్ర వర్గాల నుంచి లీకైంది. ఈ తరహా పాత్రను తమన్నా ఇంత వరకూ పోషించలేదు. ప్రియురాలిగా , కాలేజ్ స్టూడెంట్ గా ఎన్నో సినిమాల్లో నటించింది. %-%బాహుబలి%-% మొదటి భాగంలోనూ ఓ గూడేనాకి చెందిన యోధిరాలి పాత్రలో కనిపించింది. అవంతిక పాత్రలో ప్రేక్షకుల్ని అలరించింది. అటుపై %-%సైరా నరసింహారెడ్డి%-% చిత్రంలో నృత్య కళాకారిణి పాత్ర పోషించింది.

**వచ్చే ఏడాది డిసెంబర్లో రిలీజ్:**

ఈ రెండు పాత్రలు తమన్నా కెరీర్ కి ఎంతో ప్రత్యేకమైనవి. పాత్రల ఫరిది చిన్నదే అయినా? గొప్ప పాత్రలుగా నిలిచాయి. మళ్లీ ఆ తరహా పాత్రలు పోషించలేదు. తాజాగా %-%రేంజర్%-% లో లంబాడీ యువతి పాత్ర ఆమెకు సరికొత్త గుర్తింపును తెచ్చి పెట్టే అవకాశం ఉంది. అయితే ఈసినిమా రిలీజ్ కు మాత్రం ఏడాది సమయం పడుతుంది. చిత్రీకరణ దశలో ఉన్న ఈ చిత్రం షూటింగ్ సహా అన్ని పనులు పూర్తి చేసుకుని వచ్చే ఏడాది డిసెంబర్ లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. దీంతో పాటు, తమన్నా మరో నాలుగు హిందీ సినిమాలు కూడా పూర్తి చేయాల్సి ఉంది.





షానయ కపూర్ యవ్వన శోభ తెస్తుంది

# ఆ మూవీలో సంయుక్తా మీనన్ బోల్డ్ గానా!

మాలీవుడ్ బ్యూటీ సంయుక్తా మీనన్ టాలీవుడ్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. %-%భీమ్లానాయక్%-% తో ఎంట్రీ ఇచ్చిన అమ్మడు అటు పై %-%బింబిసార%-% తో మరో విజయాన్ని అందుకుంది. ఈ రెండు విజయాలు అమ్మడికి మంచి గుర్తింపును తీసుకొచ్చాయి. అటుపై కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన %-%డెవిల్%-% లోనూ మెరిసింది. మధ్యలో %-%సార్%-, -%విరూపాక్ష%-% తో మరో రెండు డీసెంట్ హిట్స్ అందుకుంది. ఈ చిత్రాలు వేటిలోనూ సంయుక్తా మీనన్ గ్లామర్ పరంగా ఛాన్స్ తీసుకోలేదు. పూర్తి నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లోనే కనిపించింది. తన లో నటిని మాత్రమే హైలైట్ చేసింది.

అలాగని సంయుక్తా మీనన్ అందాల ఆర బోతకు వెనకడుగు వేసే నటి కాదు. కెరీర్ ఆరంభంలో మాలీవుడ్ చిత్రాల్లోనే బోల్డ్ సన్నివేశాలో చెలరేగింది. కానీ ఆ తర్వాత రొమాంటిక్ పాత్రల్లో కనిపించలేదు. అదే సమయంలో తెలుగులో అవకాశాలు రావడంతో? ఆ తరహా పాత్రలకు పూర్తిగా దూరమైంది అయింది. కానీ ఆమెలో బోల్డ్ యాంగిల్ ని మళ్లీ బోయపాటి తట్టిలేపాడనే ప్రచారం జరుగుతోంది. నటిసింహ బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను %-%అఖండ 2%-% తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. %-%అఖండ%-%కు సీక్వెల్ గా రూపొందుతున్నచిత్రమిది.

భారీ అంచనాల మధ్య డిసెంబర్ 5న రిలీజ్ అవుతుంది. ఇప్పటికే ప్రచారం పెద్ద ఎత్తున జరుగుతోంది. బాలయ్య కెరీర్ లో తొలి పాన్ ఇండియా రిలీజ్ కావడంతో దేశమంతా చుట్టేస్తున్నారు. ఇప్పటికే ముంబై, కర్ణాటకలో ప్రచారం ముగించారు. ఈ నేపథ్యంలో సంయుక్తా మీనన్ పాత్ర గురించి ఇంట్రెస్టింగ్ విషయం లీకైంది. సినిమాలో అమ్మడు బోల్డ్ అప్పిరియన్స్ తో ఆకట్టుకుంది? అన్న చర్చ జరుగుతోంది. బాలయ్య సెకెండ్ లీడ్ కు హీరోయిన్ గా నటిస్తోంది. దీంతో పాత్రకు రొమాంటిక్ టచ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. హీరోయిన్ల విషయంలో బోయపాటి అందంగా హైలైట్ చేసే క్రమంలో ఛాన్స్ తీసుకుంటారు. అందమైన నటీ మణుల్ని తనదైన శైలిలో ఆవిష్కరించడం బోయపాటి ప్రత్యేకత. ఆయన గత సినిమాల్లో నటించిన ప్రగ్యాజై శ్వాల్, సోనాల్ చౌహాన్, క్యాథరీన్ లాంటి భామలను ఎంత బ్యూటీఫుల్ గా చూపించాడో తెలిసిందే. రొమాంటిక్ సీన్ పడాల్సిన చోట పర్ఫెక్ట్ గా ఎగ్జిక్యూట్ చేసాడు. ఈ నేపథ్యంలో సంయుక్తామీనన్ ను మాలీవుడ్ సినిమాల ఆధారంగా తీసుకుని కాస్త ఘాటుగానే చూపించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మరి ఈ ప్రచారంలో నిజమెంత? అన్నది తేలాల్సి ఉంది. ప్రస్తుతం సంయుక్త కిట్టీలో చాలా ప్రాజెక్ట్ లున్నాయి. సౌత్ లో అన్ని భాషల్లోనూ సినిమాలు చేస్తోంది.